క్లుప్తంగా

నియోజకవర్గ స్థాయికి క్రీడాకారుల ఎంపిక



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ దుంపా రమణమ్మ

చీమకుర్తి: సంతనూతలపాడు జిల్లా పరిషత్ హైస్కూలులో మండల స్థాయిలో నిర్వహించిన క్రీడాపోటీల్లో పలువురు క్రీడాకారులను సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. స్కూలు గేమ్స్‌ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలను బుధవారం సంతనూతలపాడు జెడ్పీటీసీ దుంపా రమణమ్మ ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, ఖోఖో, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో పలువురు క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అథ్లెటిక్స్ విభాగంలో పోటీలు గురువారం జరగనున్నాయని స్కూలు గేమ్స్ ఫెడరేషన్ వనజ తెలిపారు. పోటీలను పీడీలు శ్రీనివాసరెడ్డి, మల్లికారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.

మాదాల కోటయ్య, నర్సయ్య ఆశయాలను కొనసాగిస్తాం



నివాళులర్పిస్తున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు

చీమకుర్తి: అమరవీరులు కామ్రేడ్ మాదాల కోటయ్య, మాదాల నర్సయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, బీ.పద్మ, వైవీ కృష్ణారావు, భారతి, జాలయ్య, అరుణ తెలిపారు. మాదాల కోటయ్య, నర్సయ్య 72వ వర్ధంతి సందర్భంగా సంతనూతలపాడు మండలం మైనంపాడు గుండ్లవాగు వద్దనున్న వారి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. జెండాను ఆవిష్కరించారు. రైతులు, ప్రజల కోసం వారు చేసిన పోరాటాలు, త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతుల పరిశీలన



విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలిస్తున్న ఏపీ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్

చీమకుర్తి: ఏపీ ఎలిమెంటరీ పాఠశాల ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ మేరీ చంద్రిక బుధవారం ఆకస్మికంగా చీమకుర్తి గాంధీనగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని మౌలిక వసతులతో పాటు విద్యార్థుల అభ్యసనల ప్రక్రియలను పరిశీలించారు. విద్యార్థుల్లోని విద్యా ప్రమాణాల స్థాయి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఏఎంఓ రమేష్, ఎంఈఓలు వెంకటేశ్వర్లు, శివాజీ, స్థానిక టీచర్లు పాల్గొన్నారు.

జీతాలు సకాలంలో చెల్లించాలి

ఒంగోలు సిటీ: ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాల సమస్యను వెంటనే పరిష్కరించాలని, మండల విద్యాశాఖాధికారులు, ఎస్టీఓలు మ్యాపింగ్ చేయడంలో అలసత్వం వహించక తొందరగా పూర్తి చేసి ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో జమయ్యేలాగా జిల్లా ఖజానాశాఖాధికారి చర్యలు తీసుకోవాలని ఏపీ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకటరావు, సీహెచ్ ప్రభాకరరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని తర్లుపాడు, దొనకొండ, పాదిలి, కనిగిరి, వెలిగండ్ల, హనుమంతునిపాడు, ఒంగోలు, కొరిశపాడు, కారంచేడు, వేటపాలెం, కంభం, ఉలవపాడు మండలాల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఆర్‌బీకే ఛానల్‌లో రైతులకు సమగ్ర సమాచారం

తాళ్లూరు(ముండ్లమూరు): రైతుభరోసా ఛానెల్ ద్వారా ప్రతి రోజు రైతుల కోసం మెరుగైన ప్రసారాలు చేస్తున్నట్లు వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని మన్నెపల్లి, దారం వారిపాలెం గ్రామ రైతుభరోసా కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన రైతుల కోసం ఆర్‌బికె ఛానెల్ ప్రసారం చేస్తున్న షెడ్యూల్‌వివరాలనుతెలియజేసే నోటీసు బోర్డులో ఉంచారు. రైతులకు సాగుకు అవసరమైన అన్ని రకాల నూతన సాంకేతిక విధానాలు, పద్ధతుల గురించి చానెల్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. వీఏఏ నాగమల్లేశ్వరీ, రైతులు ఉన్నారు.

ఎంఈఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్జేడీ

కంభం: స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం ఆర్జేడీ వీఎస్ సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని పాఠశాలల ప్రగతి, నాడు–నేడు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి, స్కూల్ డ్రాపౌట్స్, సిస్టం డ్రాపౌట్స్ తదితర వివరాలపై ఆరా తీశారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆయా విభాగాల్లో వీర్ గాథ 0.3 రిజిస్ట్రేషన్ ప్రక్రియలు పూర్తి చేయాలని సూచించారు. డీవైఈఓ చంద్రమౌళీశ్వర్, ఎంఈఓలు మాల్యాద్రి, శర్వాణి, సీఆర్పీలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిండుకుండలా ముక్తినూతలపాడు చెరువు



నీరు పంపింగ్ చేస్తున్న దృశ్యాన్ని పరిశీలిస్తున్న రాయపాటి అంకయ్య

ఒంగోలు రూరల్: మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ముక్తినూతలపాడు రెండు చెరువులను సాగర్ జలాలతో నింపారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు రాయపాటి అంకయ్య ఆధ్వర్యంలో రామతీర్థం జలాశయం ద్వారా కరవది బ్రాంచ్ కెనాల్ నుంచి ముక్తినూతలపాడు రెండు చెరువులకు పూర్తిస్థాయిలో పది రోజుల నుంచి యుద్ధప్రాదిపదికపై నీరు నింపారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట కరవది బ్రాంచ్ కెనాల్ నుంచి పది రోజులుగా పూర్తిగా నింపడంతో మరో ఆరు నెలల పాటు గ్రామంలో ఎలాంటి నీటి ఎద్దడి ఉండదని ఎన్ఎస్పీ డీఈ తెలియజేశారు. చెరువులు నింపే ముందు పూర్తిగా చెరువును ఎండబెట్టి చిల్లచెట్లను తొలగించి ఎండబెట్టి ఫ్లోరినేషన్, బ్లీచింగ్ చేసిన అనంతరం చెరువు గట్లు ఎత్తు పెంచినట్లు రాయపాటి అంకయ్య తెలిపారు. ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్పీ జేఈఈ హెబ్సిబా, డీఈ చెరియన్, ఎన్ఎస్పీ ఏఈ కరిముల్లా, ఏఈఈ నరేష్, పర్యవేక్షించారు.



జలకళను సంతరించుకున్న చెరువు-2

విద్యార్థులకు కాస్మొటిక్ కిట్స్ పంపిణీ



బధిరుల పాఠశాల విద్యార్థులకు కాస్మొటిక్ కిట్స్‌ను అందిస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి, శిద్దా సుధీర్

చీమకుర్తి: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీపద్మావతి జన్మదిన వేడుకలను స్థానిక హరిహర క్షేత్రంలో బుధవారం సేవా కార్యక్రమాలతో కుటుంబ సభ్యులు, అభిమానులు మధ్య ఉత్సాహంగా జరుపుకున్నారు. ఎస్‌కేఆర్ మానసిక వికాస కేంద్రంలోని 150 మంది విద్యార్థులకు కాస్మొటిక్ కిట్స్‌ను లక్ష్మీపద్మావతి చేతులు మీదుగా అందించారు. అదే పాఠశాలలో పనిచేసే టీచింగ్ స్టాఫ్‌కు నూతన వస్త్రాలను అందించారు. జిల్లా పరిషత్ బాలికల హైస్కూలుకు చెందిన 200 మంది బాలికలకు జామెంట్రీ బాక్స్‌లు పంపిణీ చేశారు. న్యూస్ పేపర్స్ డెలివరీ బాయ్స్‌కు నూతన వస్త్రాలు, నిరుపేద కుటుంబానికి తోపుడు బండిని అందించారు. తొలుత హరిహరక్షేత్రంలో భర్త మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, కుమారుడు టీటీడీ బోర్డు మెంబర్ శిద్దా సుధీర్, కుమార్తె సునీతతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి ఆశీర్వాదాలను స్వీకరించారు. అనంతరం భారీ కేకు కట్‌చేశారు. అభిమానులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రానైట్ క్వారీలకు చెందిన పలువురు మేనేజర్లు, గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు, స్థానిక నాయకులు పాల్గొని శిద్దా లక్ష్మీపద్మావతికి జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.

నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ



మంచికలపాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, కన్వీనర్



వేములపాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, కన్వీనర్

చీమకుర్తి: చీమకుర్తి మండలం మంచికలపాడులో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. సంతనూతలపాడు మండలంలోని వేములపాడు, తక్కెళ్లపాడు, ఎండ్లూరు గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపీపీ బీ.విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అర్హులకు పింఛన్ల పంపిణీ

ఈతముక్కల (కొత్తపట్నం): ఈతముక్కలలో అర్హులందరికీ నూతన పింఛన్లు పంపిణీ చేసినట్లు జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి పేద వాడికి పింఛన్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఈతముక్కల పంచాయతీలో ఎక్కువగా మత్స్యకార కార్మికులు, చేనేత కార్మికులు, ఎస్టీలు, కల్లుగీత కార్మికులు ఉన్నారని, వారికి 50 సంవత్సరాలకే పింఛన్లు ఇచ్చే చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈతముక్కల గ్రామం రెండు సచివాలయాల పరిధిలో 54 పింఛన్లు నూతనంగా ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈతముక్కలలో మొత్తం 1,335 పింఛన్లు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి కె.కిరణ్‌కుమార్, సచివాలయం-2 పంచాయతీ కార్యదర్శి నితిన్, తుమ్మ పుల్లయ్య పాల్గొన్నారు.



ఈతముక్కలలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆళ్ల రవీంద్రరెడ్డి

19న చలో ఢిల్లీ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మాలమహానాడు నాయకుడు బిళ్లా చెన్నయ్య

ఒంగోలు సిటీ: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద హలో చలో ఢిల్లీ కార్యక్రమం పేరుతో మహా ప్రదర్శనతో పాటు నిరసన కార్యక్రమం ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర మాలమహానాడు గౌరవ అధ్యక్షుడు బిళ్లా చెన్నయ్య తెలిపారు. బుధవారం ఒంగోలులోని అంబేడ్కర్ భవనంలో హలో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. చెన్నయ్య మాట్లాడుతూ తన రాజకీయ లబ్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎస్సీల మధ్య మరోసారి చిచ్చు పెట్టేందుకు పలు ప్రయత్నాలు చేస్తోందన్నారు. దీన్ని రాష్ట్రంలోని మాలలు ఖండించాలన్నారు. సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తెరమీదకి తీసుకొస్తోందన్నారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది దళితులు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నరసయ్య, వెంకటరావు, అనీల్, జీవన్, పాణి, భాస్కర్, కోటి, విజయ్, సూర్య పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

- ఒంగోలు నగరం 5వ డివిజన్ మహేంద్ర నగర్‌లో ప్రారంభం
- హాజరు కానున్న మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు సబర్బన్: నగరంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కార్యాలయం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. నగరంలోని 5వ డివిజన్‌లోని రెండో వార్డు సచివాలయం పరిధిలో ఉదయం 7.45 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్‌కు తూర్పు వైపున ఉన్న మహేంద్ర నగర్ నాలుగో లైన్ వద్ద నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. డివిజన్‌కు చెందిన వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ ఎందేటి పద్మావతి రంగారావుతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, అభిమానులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పేద మహిళకు తోపుడు బండి అందజేత



సునీతకు తోపుడు బండి అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

ఒంగోలు అర్బన్: స్థానిక రంగారాయుడు చెరువు వద్ద నివసం ఉంటున్న పేద మహిళ వేముల సునీతకు సూర్యశ్రీ ట్రస్టు సభ్యులు పండ్లు అమ్ముకునేందుకు తోపుడు బండి అందజేసి ఉపాధి కల్పించారు. ప్రవాస భారతీయుడు ప్రవీన్ ఆర్థిక సహకారంతో పండ్ల బండిని సునీతకు అందచేసినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. మూత్రపిండాల వ్యాధితో ఇబ్బంది పడుతూ పబ్లిక్ టాయిలెట్స్ వద్దే నివాసం ఉంటున్న సంగతి తెలుసుకుని దాత సహకారంతో ఆమెకు ఉపాధి కల్పించామన్నారు. ట్రస్టు కార్యదర్శి షేకో సర్దార్ బాష, ఇతర సభ్యులు మార్లెళ్ల సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్, పసుపులేటి నరసింహారావు పాల్గొన్నారు.

కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు



పోలింగ్ కేంద్రాల ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డీఓ, రాజకీయపార్టీల ప్రతినిధులు

ఒంగోలు అర్బన్: నగరంలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు పలు పాఠశాలలు, సచివాలయాల భవనాలను ఒంగోలు ఆర్‌డీఓ విశ్వేశ్వరరావు బుధవారం గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలన చేశారు. ఒంగోలు నియోజకవర్గంలో 20 పోలింగ్ కేంద్రాలు మార్పు చేయాల్సిన నేపథ్యంలో 49వ డివిజన్‌లోని 59 నుంచి 64 పోలింగ్ బూత్‌లను ఆంధ్ర హైస్కూలు కొత్త భవనంలోకి, 22వ డివిజన్‌లోని 154 పోలింగ్ బూత్‌ను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సచివాలయానికి మార్పు చేశారు. మార్పు చేసిన పోలింగ్ బూత్‌లు ఓటర్‌లకు అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారణ చేసుకున్నారు. దీనిలో ఒంగోలు డీటీ రఫీ, వైఎస్ఆర్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు రసూల్, రాజశేఖర్, సత్యం, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

మంత్రి సొంత నిధులతో ముళ్లచెట్ల తొలగింపు

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తన సొంత నిధులతో బుధవారం చెర్లో తండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను తొలగించే విధంగా చర్యలు తీసుకున్నారు. యర్రగొండపాలెం పంచాయతీ పరిధి చెర్లోతండా రోడ్డు ముళ్లచెట్లతో మూసుకొని పోవడంతో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ తండా వాసులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన జేసీబీ పంపించి రోడ్డును క్లియర్ చేయించారు. తమ బాధలు తెలుసుకొని ముళ్ల చెట్లను తొలగించే విధంగా చర్యలు తీసుకున్న మంత్రికి ఆ తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాములు నాయక్, వీరయ్య, చిన్న మంత్రునాయక్, యోగేనాయక్, కాశీనాయక్, మల్లయ్య పాల్గొన్నారు.



ముళ్లచెట్లను తొలగిసున్న జేసీబీ

లైసెన్స్ లేకుంటే చర్యలు

బేస్తవారిపేట: లైసెన్స్ లేకుండా నర్సరీలు ఏర్పాటు చేసుకుంటే చర్యలు తప్పవని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి వై.గోపీచంద్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని చెట్టిచర్ల, పందిళ్లపల్లె, పీవీ పురం గ్రామాల్లో షేడ్‌నెట్ నర్సరీలను, పందిళ్లపల్లెలో ఆరోమా మిషన్‌లో భాగంగా రైతు ఏర్పాటు చేసుకున్న డిస్టిలేషన్ యూనిట్ తనిఖీ చేశారు. ఆరోమా మొక్కల నుంచి తైలం తీసే పద్ధతి, తైలంలో నాణ్యతను పరిశీలించే విధానంపై అవగాహన కల్పించారు. పీవీ పురంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల వారు ఏర్పాటు చేసుకున్న కలెక్షన్ సెంటర్‌ను పరిశీలించారు. కోల్డ్ రూమ్, కలక్షన్ సెంటర్ గదుల ఏర్పాటుకు 75 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ, ఉద్యానవనశాఖ అధికారి శ్వేత పాల్గొన్నారు.



షేడ్‌నెట్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఉద్యానవనశాఖ అధికారి గోపీచంద్

సేవ్ వాటర్–సేవ్ లైఫ్ అంశంపై వ్యాసరచన పోటీలు

ఒంగోలు సిటీ: జేసీ వారోత్సవాల్లో భాగంగా స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఐదో రోజు విద్యార్థులకు సేవ్ వాటర్–సేవ్ లైఫ్ అనే అంశం పై వ్యాసరచన పోటీలను బుధవారం నిర్వహించినట్లు జేసీఐ అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. అనంతరం ఉదయం 11 గంటలకు చిట్టి కథలు, జోక్స్, ఇతర పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విద్యార్థులకు గ్రూప్ డిస్కర్షన్ పోటీలు నిర్వహించారు. ఒంగోలు నగరం నుంచి అన్ని పాఠశాలలకు చెందిన 1400 మంది హాజరై పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. గురువారం రోజు క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు జేసీ వీక్ చైర్మన్ జాహ్నవి జనార్దన్ తెలిపారు. ఆర రోజు బై ఫ్రం జేసీ కార్యక్రమం నిర్వహించి ఈ వారం రోజుల పాటు జేసీ సభ్యులకు నగర ప్రజలకు ప్రత్యేక ఆఫర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆత్మకూరి బ్రహ్మయ్య, స్వామినేని సురేష్, తన్నీరు సురేష్, అపెక్స్ శివకోటిరెడ్డి, నాయుడు మాల్యాద్రి, నాగేశ్వరరావు, లిఖిత చందన, పార్థసారధి పాల్గొన్నారు.



గ్రూప్ డిస్కర్షన్‌లో మాట్లాడుతున్న విద్యార్థినులు

పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



స్కావెంజర్లకు శానిటరీ ఐటమ్స్ పంపిణీ చేస్తున్న ఎంఈవో

యర్రగొండపాలెం: పాఠశాలలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంఈవో పి.ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు శానిటరీ మెటీరియల్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కావెంజర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందచేసిన సానిటరీ ఐటమ్స్‌ను సక్రమంగా సద్వినియోగం చేయాలని, పాఠశాల ఆవరణలో కలుపు మొక్కలు తొలగించి మంచి మొక్కలు నాటుకొని పచ్చదనానికి పాటుపడాలన్నారు. స్కావెంజర్లు ప్రభుత్వం పంపిణీ చేసిన గ్రీన్ జాకెట్లు ధరించి పాఠశాలకు రావాలని సూచించారు. బండలు తుడిచే కర్రలు, డస్ట్‌బిన్‌లు, ప్లాస్టిక్ బకెట్‌లు, మగ్గులు, స్ప్రే బాటిళ్ల పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు సీహెచ్ విన్సెంట్, ప్రభాకర్, టి.కోటేశ్వరరావు, జీవీఎల్ఎస్ మూర్తి, బి.ఎల్లయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ సంఘాలకు ప్రభుత్వ గుర్తింపుపై హర్షం

మార్కాపురం టౌన్/పొదిలి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్(ఆర్‌టీసీ)లోని వివిధ యూనియన్లను ప్రభుత్వం గుర్తించినందుకు ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ల నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఆర్టీసీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. డిపో వద్ద ఎంప్లాయీస్ యూనియన్, ఎన్ఎమ్‌యూ ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ప్రభుత్వం తమ యూనియన్లను గుర్తించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్వీట్లు పంచుకుని, బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎస్‌వీఎస్ శాస్త్రి, జనార్దనరావు, శేఖర్‌నాయుడు, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, రహమత్, నానీ, రాజేష్, ఎన్ఎంయూ నాయకులు కాశయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

■ పొదిలి ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. డిపో ఆవరణలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి తొలుత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని, తాజాగా ఉద్యోగ సంఘాలకు గుర్తింపు ఇవ్వడం శుభ పరిణామమన్నారు. సీఎంతోపాటు ఆర్టీసీ ఎండీకి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

చీరాల: విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల సునీత అన్నారు. బుధవారం బుర్లవారిపాలెం పంచాయతీలోని సాయికాలనీలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినుల తరగతుల వివరాలు, అందిస్తున్న సదుపాయాలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్ బుల్లిబాబు ఉన్నారు.